SCR సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 480

ది అహ్మదాబాద్ టెక్స్ టైల్స్ ఇండస్ట్రీస్ రీసెర్చ్ అసోసియేషన్

వర్సెస్

ది స్టేట్ ఆఫ్ బాంబే మరియు ఇతరులు

1960 నవంబర్, 17

(పి.బి.గజేంద్రగడ్కర్, ఎ.కె.సర్కార్ మరియు కె.ఎన్.వాంఛూ, న్యాయమూర్తులు)

*పారిశ్రామిక వివాదాలు – ఒక వేళ పరిశోధనా సంస్థ పరిశ్రమ అయితే – "పరిశ్రమ" దాని అర్ధము – పరీక్ష – పారిశ్రామిక వివాదాల చట్టము, 1947 (14/1947), సెక్షన్ 2 (j).*

అప్పీలుదారు – సంఘం , 1947 సంవత్సరములో స్థాపించబడింది – వస్త్ర పరిశ్రమ , దాని అనుబంధ పరిశ్రమల యొక్క వ్యాపారము , పరిశ్రమలను గురించిన పరిశోధనను గురించి కొనసాగించుటకు దాని యొక్క వ్యవస్థాపకులు ఈ సంస్థను స్థాపించినారు. ఈ సంఘము యొక్క సంస్థాగత మరియు నిర్వహణ ఖర్చులు పాక్షికంగా దాని యొక్క సభ్యుల చేతను , ప్రభుత్వము చట్టరీత్యా మంజూరు చేసిన ధన సహాయముచేత , మరియు కొన్ని ఇతర ఆధారాల ద్వారా నిర్వహిస్తుంది.

ఈ సంఘము యొక్క కార్యక్రమాలు కార్యక్రమానుసారముగా పెంపొందించబడినది. సంఘానికి పాక్షికంగా, దాని సభ్య మిల్లులకు , పరిశోధనా కార్యక్రమాలు మరియు తయారీ విధానము నందు గల సేవలను అందించుటకు , మరియు కార్యదక్షత , పరిశ్రమల యొక్క పునర్వ్యవస్థీకరణ , ధరల యొక్క తగ్గింపు ; తయారీ విధానములో క్రొత్త విషయాలను ఆవిష్కరించుటకు , కొంతమంది సాంకేతిక పనివారల యొక్క పారితోషికము చెల్లించుట గూర్చి ఈ సంఘము సాధారణంగా వ్యవహరిస్తున్నది. ఈ సంఘము యొక్క ఉద్యోగస్తులు , పరిశోధనా ఫలితాలు , సంఘము యొక్క ఆస్తులు అయివున్నవి , ఇవి అన్నియూ ఒక వ్యాపార సంస్థ సాధారణంగా నడిపించే వ్యాపారము మరియు తదితర కార్యక్రమములు సంఘటిత వ్యవస్థ నడిపించే రీతిలో నడిపించబడుతున్నవి.

అప్పీలుదారుకు మరియు వారి కార్మికుల మధ్య వేతన క్రమము మరియు కరువు భత్యానికి , ఇంటి అద్దె గురించి కొన్ని వివాదాలు తలెత్తినందువలన వాటిని న్యాయ నిర్ణయానికి సూచించబడింది. అందువలన అప్పీలుదారు, అప్పీలుదారు పరిశ్రమ కాదని ; ట్రిబ్యునల్, అప్పీలుదారు "పరిశ్రమ" అని అది పారిశ్రామిక వివాదాల చట్టము యొక్క సెక్షన్ 2( j) చూపబడిన నిర్వచనములోనికి వస్తుందని ;

అది ఒక పరిశోధనా సంస్థ అని మరియు అది విద్యాసంస్థల నిర్వచనం పరిధిలోనికి వస్తుందని , దాని వ్యాపారము, మరియు పరిశ్రమల పోలిక లేదని అట్లు అభిప్రాయపడి ట్రిబ్యునల్ పొరపడిందని , పై ఆధారాలతో ట్రిబ్యునల్ యొక్క తీర్పును ప్రశ్నించినారు.

కాబట్టి ఇప్పుడు ప్రశ్న ఏమంటే , అప్పీలుదారు పారిశ్రామిక వివాదాల చట్టం , సెక్షన్ 2( j) యొక్క నిర్వచనం ప్రకారము అది పరిశ్రమగా పరిగణింపబతుంది మరియు అది స్టేట్ ఆఫ్ బాంబే వర్సెస్ హాస్పిటల్ మజ్దూర్ సభ యొక్క తీర్పులో సూచించిన పరీక్షలకు సంతృప్తికరంగా సరిపోతుందా.

<u>తీర్పు:</u>

ఇచట ప్రశ్నించబడ్డ కార్యక్రమాల విధివిధానాలు , అనుసరించబడిన రీతి, యజమాని మరియు కార్మికుల మధ్యన గల సహాయ సహకారాలు , ఆ సంస్థ విజయానికి అవసరమయ్యే , దాని యొక్క లక్ష్యాన్ని చేరడానికి సమాజానికి సేవలను అందించి , అది కొన్ని విశిష్టమైన లక్షణాలు కలిగి ఉన్నందువలన దానికి సెక్షన్ 2(j) ను అనుసంధానించవచ్చు.

ప్రస్తుత దావా యందు , ఈ సంఘాన్ని వ్యవస్థీకరించిన విధానము , అది , సాధనోపయోగాలను గురించి పరిశోధించే వ్యవస్థగా రూపొందించబడి , దాని ద్వారా దానియొక్క సభ్య మిల్లుల దానికి సంబంధించిన మిల్లుల ద్వారా ఎక్కువ లాభాలు సంపాదించాలన్న ఉద్దేశ్యముతో స్థాపించబడింది. ఈ సంఘము చేపట్టిన కార్యక్రమాలు అన్నీ పారిశ్రామిక వివాదాల చట్టములోని సెక్షన్ 2( j) నిర్వచించబడ్డ "పరిశ్రమ" అన్న పదము యొక్క పరిధిలోనికి స్పష్టంగా అన్వయించబడతాయి మరియు దానిని ఒక ఖచ్చితమైన విద్యాసంస్థయొక్క కార్యక్రమాలుగా పరిగణించలేము మరియు ఇది స్టేట్ ఆఫ్ బాంబే వర్సెస్ హాస్పిటల్ మజ్దూర్ సభలో పేర్కొన్న అన్ని పరీక్షలను సంతృప్తి పరుస్తుంది. ఈ విధంగా, చట్టము సెక్షన్ 2(j) ప్రకారము ఈ సంఘము ఒక అనామక అనుబంధ సంస్థ.

ఎప్పుడైతే ఈ వివాదము ఒక సంఘానికి మరియు దాని ఉద్యోగస్తుల మధ్య తలెత్తిందో అది పారిశ్రామిక వివాదమే కాబట్టి దానిని న్యాయ నిర్ణయము కొరకు చట్ట ప్రకారము నివేదించడము సమంజసమే.

డి స్టేట్ ఆఫ్ బాంబే వర్సెస్ హాస్పిటల్ మజ్దూర్ సభ ([1960]2 SCR 866 అనుసరించబడింది). డి ఫెదరేటెడ్ స్టేట్స్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ విక్టోరియా (1929) 41 C.L.R. 569 దీనికి వర్తించదు.

**సివిల్ అప్పీలేట్ అధికార పరిధి సివిల్ అప్పీల్ నెం**22/1959

పారిశ్రామిక న్యాయస్థానము , బొంబాయి వారి సూచన ( I.T.) నెం.141/1957 నందు 31-10-1957 నాడు ప్రకటించబడిన తీర్పును వ్యతిరేకిస్తూ ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు నివేదించబడింది.

అప్పీలుదారు తరపున: శ్రీ ఎం.సి.సెతల్వాద్, ఆటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా, జె.బి.మెహ్ తా మరియు ఐ.ఎన్.ష్రాఫ్

1వ ప్రతివాది తరపున: విద్యాధర్ మహాజన్, కె.ఎల్.హాథి మరియు ఆర్.హెచ్.ధేబర్

3వ ప్రతివాది తరపున: ఎన్.సి.షా, ఇంజనీరింగ్ మజ్దూర్ సభ అధ్యక్షుడు

న్యాయస్థానము యొక్క తీర్పు 17-11-1960 నాడు న్యాయమూర్తి వాంఛూ చే ప్రకటింపబడింది.

బాంబే పారిశ్రామిక వివాదాల న్యాయస్థానము యొక్క తీర్పును వ్యతిరేకిస్తూ , ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు నివేదించబడింది. అప్పీలుదారుకు మరియు దాని కార్మికులకు మధ్య గల వివాదాన్ని బొంబాయి ప్రభుత్వము న్యాయ విచారణ కొరకు నివేదించింది. ఇది కొంతమంది , అప్పీలుదారు ఉద్యోగస్తుల యొక్క వేతన క్రమము , కరువు భత్యము మరియు ఇంటి అద్దె భత్యమును చెల్లించుట గురించి ఈ వివాదము తలెత్తింది. అప్పీలుదారు ఒక పరిశ్రమ కాదు , కనుక, పారిశ్రామిక వివాదాల చట్టము XIV/1947(తర్వాత చట్టం అని పిలువబడింది) , దీనికి వర్తించదని , కావున పారిశ్రామిక వివాదాల న్యాయస్థానమునకు దీనిని పరిష్కరించు అర్హత లేదన్నది అప్పీలుదారు యొక్క ముఖ్యమైన వాదన. న్యాయస్థానము , తనకు దావాను నివేదించుట న్యాయబద్ధమైనదని , ఆ వాదనను తిరస్కరించింది. అప్పుడు అది దావా యొక్క యోగ్యతలలోనికి పోయింది. కానీ ఈ అప్పీలునందు మనకు వానితో సంబంధము లేదు. మా ముందు లేవనెత్తిన ఏకైక వాదన ఏమంటే , న్యాయస్థానము అప్పీలుదారు "పరిశ్రమ" అను పదము యొక్క నిర్వచన పరిధిలోనికి వస్తుందని , అందువలన అది న్యాయస్థానము స్వీకరించదగిన వివాదములకు వస్తుందని , అన్న న్యాయస్థానము యొక్క నిర్ణయము తప్పు అని.

చట్టము నందలి 2( j) సెక్షను, "పరిశ్రమను", ఏదైనా వ్యాపారము వర్తకము ; ఆధీనానుబంధ సంస్థ, తయారీదారు , ఉద్యోగులు , ఏ తీరుగా పిలిచినా , సేవలను అందించుతారు , ఉద్యోగము ,

చేతి వృత్తులు , పరిశ్రమను , కార్మికులు గల దానిగా నిర్వచించింది. న్యాయస్థానము ముందు ముఖ్యంగా లేవనెత్తిన ప్రశ్న ఏమంటే నిర్వచనము 2( j) లో తెలిపినట్లుగా అప్పీలుదారు ఒక ఆధీననుబంధ సంస్థనా ? ఈ ప్రశ్న సెక్షన్ 2( j) ప్రకారము అనుబంధము అన్న పదము యొక్క ఉద్దేశ్యము ఏమిటి అన్నది , ఈ న్యాయస్థానము ముందు చాలా వివాదాలలో పరిశీలనకు వచ్చింది. అట్లు పరిశీలనకు వచ్చిన దావాలో చివరిది “ది స్టేట్ ఆఫ్ బాంబే వర్సెస్ ది హాస్పిటల్ మజుదూర్ సభ [1960] 2 S.C.R. 866”, ఇందు పరిశీలనకు వచ్చిన ప్రశ్న ఏమంటే ప్రభుత్వము చే నిర్వహింపబడే ఆసుపత్రి, సెక్షన్ 2 ( j) లో నిర్వచించబడిన విధంగా ఆధీనానుబంధం పరిధిలోనికి వస్తుందా. ఇందు సూచించినట్లుగా, సెక్షన్ 2( j) లో వాడిన పదజాలము విస్తృతమైన పరిధి కలిగి ఉన్నప్పటికీ , కొన్ని విషయాలను, సేవలను మరియు అనుబంధాలను చాలా సున్నితమైన రేఖతో విడదీయాలని పేర్కొన్నారు. ఒకవేళ అందు ఉపయోగించిన పదాలన్నీ , నాటియొక్క విస్తృత అర్ధంతో వాడినట్లయితే , అన్నీ రకాల సేవలు కూడా , ఆ నిర్వచన పరిధిలోనికి , అంటే వ్యక్తిగత సేవలు , కుటుంబ సంబంధమైన సేవలు, మరియు యాదృచ్చికంగా ఉపయోగించిన సేవలు కూడా ఈ నిర్వచననంతోనే కలిసిపోతాయి. అందువలన ఈ సన్నని పరిధిని ఎక్కడ సూచించాలి మరియు ఎలాంటి పరిమితులు సహేతుకంగా, సందర్భాన్ని బట్టి అనుసరించుటకు వీలుగా , అట్టి విస్తృత పదాలను నిర్వచించాలి అన్న విషయాన్ని సెక్షన్ 2( j) లో చేర్చాలి. ఇంకా “ఆధీనానుబంధ సంస్థ” అను పదము 2( j) ఉపయోగింపబడినది. వ్యాపారము మరియు పని అను పదాలకు పోలికగా ఉపయోగించాలి ; కాబట్టి “ఆధీనానుబంధ సంస్థ” అను పదము “ఆర్ధికపరమగు” కార్యాలను కూడా సూచిస్తుందని , మరియు మూలధనాన్ని పెట్టుబడి పెట్టి వస్తువులను ఉత్పత్తి చేసి , వాటిని ఉద్యోగుల ద్వారా అమ్మి లాభాలను ఆర్జించటము పూర్తిగా సమ్మతించనప్పటికి, అట్టి పరిశ్రమను, అందు లాభాపేక్ష లేనప్పటికీ పరిశ్రమగా గుర్తించాలి మరియి మూలధన పెట్టుబడి లేనప్పటికీ కూడా అది “ఆధీనామ సంస్థ” అని సెక్షన్ 2( j) యొక్క నిర్వచన పరిధిలో చేర్చబడలేదని అనరాదు.

అప్పుడు ఏ రకాలైన కార్యక్రమాలు “ఆధీనబంధ సంస్థ” యొక్క నిర్వచనము నుండి వేరు చేయవచ్చునో, 2(j) కొరకు ప్రతిపాదించవచ్చునో అన్న పరిశీలన గురించిన విధానాన్ని సూచించింది. ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలు , ఏవైతే సార్వభౌమత్వానికి సంబంధించినవో , వాటిని సెక్షన్ 2( j) పరిధి ఆవల వుంచాలని , అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వము చేత నిర్వచించబడుతున్న “ఆధీనానుబంధ సంస్థ” కార్యక్రమాలు , ఏవైతే సామాన్య పౌరుల చేత ఆచరించబడుతాయో అవి అన్నియు 2( j) పరిధికి ఆవల ఉంచబడ్డాయి. లార్డ్స్ వాట్సన్ యొక్క

మాటల్లో సార్వభౌమ కార్యాలను "ప్రభుత్వము యొక్క విడదీయరాని విధులుగా" పేర్కొన్నాడు కానీ అవి ప్రభుత్వ ఆధీననుబంధ సంస్థ ద్వారా ప్రజా సంక్షేమానికి సంబంధించినవి కారాదు. లాభాపేక్ష లేకుండా చేసిన కార్యక్రమము కూడా కొన్ని సార్లు "ఆధీననుబంధ" సంస్థగా పరిగణించినప్పటికీ "అట్టి" ఆధీనానుబంధ సంస్థ" , పరిశ్రమగా పరిగణించలేము అన్నపుడు , అప్పటి పరిస్థితులను పరిశీలించిన మీదట అది 2(j) నిర్వచనాన్ని ఆకర్షిస్తుందా లేదా అన్న విషయాన్ని గమనించాలి.

తరువాత దావాయొక్క గుణాల దృష్ట్యా , దాని యొక్క కార్యాలు , వాణిజ్యము లేదా వ్యాపారం అన్న వ్యాపకాలకు సమాంతరముగా ఉండుటచే, అది సెక్షన్ 2( j) ప్రకారము ఆధీనానుబంధ సంస్థగా ఉంటుందా. ఈ లక్షణాలను సమగ్రంగా పేర్కొనుట కష్టతరమని , కానీ దాని పని యొక్క సూత్రాలను అనుసరించి, ఒక వేల అది సరుకుల యొక్క ఉత్పత్తి , పంపిణీ మొదలగు కార్యక్రమాలు ఒక పద్ధతి ప్రకారము జరిపినట్లయితే , అందువలన అట్టి కార్యక్రమము సమాజ సేవకు సంబంధించినదైతే , మరియి అట్టి కార్యాన్ని ఉద్యోగస్తుల సహాయముతో చేసినట్లయిన ; మరియు అది ఒక వాణిజ్యంగా గాని, వ్యాపార రూపేణ గాని కొనసాగించినట్లయిన అట్టి సంస్థ "ఆధీనబద్ధ సంస్థ" అన్న నిర్వచనములోనికి వస్తుంది. ఆవిధంగా, ఆ కార్యక్రమాన్ని కొనసాగించిన తీరు , అది సరియైన రీతిలో అమర్చిన విధానము ; మరియి యజమాని ఉద్యోగస్తుల మధ్య గల సహకార స్థితి దాని యొక్క విజయనికి అవసరము; దాని యొక్క సమాజ సేవ చేయాలన్న లక్ష్యము ; దీని యొక్క కొన్ని విశిష్టమైన లక్షణాలు సెక్షన్ 2 ( j) అనుసంధానించవచ్చు. కాబట్టి , అప్పీలుదారు యొక్క కార్యక్రమాలు , 2( j) ప్రకారము ఆధీనబద్ధ సంస్థ అనుటకు తగిన పరీక్షలను తృప్తి పరుస్తుందా లేదా అని చూడాలి.

కనుక ఈ అప్పీలుదారు సంస్థ తాను ఉద్దేశించిన లక్షణాలకు అనుగుణంగా తన కార్యక్రమాలను నిర్వర్తిస్తుందా లేదా అని సమీక్షించుట అవసరం. అటార్నీ జనరల్ గారి ముఖ్య వివాదము ఏమంటే , అప్పీలుదారు సంస్థ ఒక పరిశోధన సంస్థ ; అది విద్యా విష సంబంధమైనదని కనుక దాని యొక్క కార్యక్రమాలు వృత్తిపర లేక వాణిజ్యపరమైన దానికి సారూప్యముగా ఉన్నాయనుట సరియైనది కాదని చెప్పినారు. ఈ సందర్భంగా ఆయన ఆస్ట్రేలియా హైకోర్టు యొక్క ది ఫెడరల్ స్టేట్ స్కూల్ టీచర్స్ ఆసోసియేషన్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ విక్టోరియా (1929) 41 C.L.R. 569 , తీర్పును ప్రస్తావిస్తూ, ఒక రాష్ట్రము, విద్యా సంబంధ విషయాలను ఒక శాసనమును శాసనము యొక్క నియమ నిబంధనలను సరియైన రీతిలో ఉపయోగించుకున్నప్పుడు అది , సెక్షన్ 4 కామన్ వెల్త్ కాన్సిలియేషన్ ఆర్బిట్రేషన్ చట్ట ప్రకారము "పరిశ్రమ" అనే నిర్వచనము పరిధిలోనికి రాదని పేర్కొన్నారు.

అప్పీలుదారు సంఘము , నూలు వృత్తి కాని నూలు పరిశ్రమకు గాని , దానికి సంబంధించిన అనుబంధ పరిశ్రమల గురించి శాస్త్రీయ పని విధానాలను తెలుసుకొనుటకు , ఈ వస్త్ర పరిశోధనా సంస్థను దీని వ్యవస్థాపకులు 1947 లో నెలకొల్పినారు. వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని , వస్త్ర తయారీకి , దానియందు అట్టి పరిశోధన ఫలితాలను , ఉపకరణాలను , పరిశోధనలలో కనుగొని దానియొక్క స్తోమతను పరిశ్రమ లో ఉపయోగించి , పరిశ్రమను లాభాలకొరకు పునర్ వ్యవస్థీకరించి ; ఖరీదును తగ్గించుటకు అలసటను తగ్గించుటకు , విరామ సమయాలను తగ్గించుటకు ; ఉత్పత్తి ప్రమాణాలను పెంచుటకు ; పని విధానాలను ప్రామాణీకరించుటకు ; వస్త్ర పరిశ్రమలో ఉత్పన్నమయ్యే వ్యాధులను మరియు అపాయములను తగ్గించుటకు ఈ సంస్థలోని పరిశోధన ఫలితాలను ఉపయోగించాలన్నది ఈ సంస్థ లక్ష్యము. ఈ లక్ష్యాలను కొనసాగించుటకు అప్పీలుదారు సంఘము తమంత తాము సిద్ధం చేయుటకు మరియు ఆయత్తం చేయుటకు ప్రయోగశాలలు , కార్య శాలలు (వర్క్ షాప్) ; కర్మాగారములు మరియు ప్రయోగములు చేయుట ; అవసరమైన పుస్తకాలను ముద్రించుట; వాటిని ముద్రణకు సరియైన క్రమములో ఉంచుట ; ప్రచురించుట , వానిని సంపాదించి బహిర్గతపరచుట; వార్తా పత్రికలు మరియు నియమిత కాలంలో వచ్చే పత్రికలను సంపాదించుట , వస్తు ప్రదర్శనశాలలను నిర్వహించుట ; గ్రంథాలయాలను నిర్వహించుట జరుపవలసి ఉన్నది. ఇంతే గాక దానికి సంబంధించిన సాహిత్యాన్ని , గణాంకాలను ; పరిశ్రమలకు సంబంధించిన ఇతర సమాచారాన్ని సేకరించి, వార్తా పత్రికలద్వారా, ఉపన్యాసములను ఏర్పాటు చేయుట ద్వారా; సరియైన సలహాలు ఇచ్చుటకు సలహాదారులను నియమించుట ద్వారా ; నిష్ణాతులైన పని వారిని నియమించి వారిని సంస్థలో కొనసాగించుట ద్వారా , వృత్తి నిపుణులను సలహాల కొరకు నియమించి మరియు సాంకేతిక సలహాదారులను , సంఘము యొక్క ఉద్దేశ్యములకు సరియైన వారిని సరియైన పారితోషికంతో వారి ఆచరణీయ సమర్థత ప్రకారము ; పాఠశాలలు మరియు కళాశాలలు వస్త్ర పరిశ్రమకు సంబంధించినవి స్థాపించి అందు చదివే విద్యార్థులకు మరియు పరిశోధకులకు ఉపకార వేతనములు సమకూర్చి, పరిశోధన కొరకు ప్రోతహించుట ; మరియు పరిశోధన ఫలితాల యోగ్యతని , వాటి అభివృద్ధిని ; పద్ధతులను ఉపయోగించుటకు వీలుగా ఉన్న వాటి నమూనాలను సంఘ సభ్యులు ఉపయోగించుటకు వీలుగా ఉన్నవాటిని పరిశ్రమలో ఉపయోగించే వీలుగా అభివృద్ధి పరచాలి. ఈ సంఘముయొక్క లక్ష్యము పరిశోధన అయినప్పటికే , అట్టి పరిశోధనను సభ్య మిల్లుల యొక్క ఉత్పత్తి విధానాలను పెంపొందించుకొనుటకు , వాటి యొక్క ఉత్పత్తి నాణ్యతను పెంచుటకు , ఉత్పత్తి ధరను తగ్గించుటకు పునర్వ్యవస్థీకరణ ద్వారా ఎక్కువ లాభాలను పొందుటకై సహాయము చేయుటకు , ఆ పరిశోధన నిర్దేశింపబడింది. కావున అప్పీలుదారు ఈ పరిశోధన కొనసాగించింది . వస్త్ర పరిశ్రమ ,

ముఖ్యంగా దాని సభ్య మిల్లులు ఎక్కువ లాభాలు పొందుటకు, సాంకేతిక పని వారలకు పారితోషికము చెల్లించి, పరిశోధనకు నియమించింది. అసోసియేషన్ ఉద్దేశించిన ఏదైనా ప్రతిపాదన దాని ప్రయోజనాలను పక్ష పాతంగా ప్రభావితం చేస్తాయని ఏ సభ్యుడైన భావించిన పక్షంలో , అట్టి పరిశోధన కొనసాగించడానికి ప్రభుత్వానికి సంఘముయొక్క 13వ నిబంధన ద్వారా అభ్యంతరము తెలియచేయవచ్చు. ప్రభుత్వము అట్టి అభ్యంతరముపై నిర్ణయము తీసుకొనేవరకు కొనసాగించకుండా ఆపవచ్చు; ఇట్టి సందర్భములో కూడా , ప్రభుత్వము కొన్ని సార్లు పరిశోధన కొనసాగించమని నిర్దేశించవచ్చు. అప్పీలుదారు–సంఘము యొక్క పాలన వ్యవహారమంతయు , వస్త్ర పరిశ్రమ యొక్క ప్రతినిధుల యొక్క అధిక సంఖ్యాకులపై నిక్షిప్తమై వున్నది. ఇంతకుముందే సూచించినట్లుగా ఈ పరిశోధన ఇంతకుముందు సూచించిన విధంగా పరిశోధన సంచాలకులు మరియు సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతుంది. వీరు సాధారణంగా అప్పీలుదారు సంఘము ద్వారా జీతాలు చెల్లింపబడే పనివారు ; ఈ విధంగా నియమింపబడిన సిబ్బంది అంతా తాము పరిశోధన చేసిన విషయాలను ఖచ్చితంగా రహస్యంగా ఉంచుతామని ఒక లిఖితపూర్వక వాగ్దానం చేయవలసి ఉంటుంది. వారు ఈ పరిశోధనలో పొందిన విజ్ఞానాన్ని ; ప్రత్యేకమైన సమాచారాన్ని తమయొక్క వ్యక్తిగత లాభానికి గాని, ఉపయోగించమని ఒక లిఖితపూర్వక వాగ్దానం చేయవలసి ఉంటుంది. వారు ఈ పరిశోధనలో పొందిన విజ్ఞానాన్ని ప్రత్యేకమైన సమాచారాన్ని తమ యొక్క వ్యక్తిగత లాభానికి గాని , ఉపయోగించమని ఒక లిఖితపూర్వకమైన వాగ్దానము చేయవలసి ఉంటుంది. అవసరమైనప్పుడు , అట్టి పరిశోధనను , సంఘము యొక్క నియమ నిబంధనల ప్రకారము , సంఘము యొక్క సభ్యులతో , అనుమతించిన విధంగా పంచుకుంటానని ఒప్పుకొనుటకు అనుమతించబడింది. నియమ నిబంధన R.42 ప్రకారము పరిశోధన యొక్క ఫలితము , పరిశోధకుని వ్యక్తిగత ఆస్తికాదని , కాని అది సంఘానికే చెందుతుందని , అట్టి పరిశోధన ఫలితము , సలహా సంఘము యొక్క నియమ నిబంధనల ప్రకారము సభ్యులు ఉపయోగించుకొనవచ్చు , సంఘము యొక్క ప్రతి ఉద్యోగి , ఈ పరిశోధనకు నియమింపబడినప్పుడు; తనచే చేయబడిన పరిశోధనలు , నమూనాలు , నూతన రూప కల్పన , తాను ఉద్యోగరీత్యా చేసిన పరిశోధనలన్నియు సంఘానికి అన్ని హక్కులతో బదిలీ చేయబడుతాయని , వాని లాభాలన్నీ సంఘానికే చెందుతాయని లిఖిత పూర్వక ఒప్పందము చేయాలని R-44 పొందుపరుస్తుంది. అప్పీలుదారు–సంఘము పరిశోధన ప్రాతిపదికగా స్థాపించబడినప్పటికీ , పరిశోధనయొక్క ముఖ్య ఉద్దేశ్యము సభ్యుల యొక్క లాభము కొరకేనని , ఈ పై నియమాలన్నీ స్పష్టము చేస్తున్నాయి. ఈ సంఘము యొక్క నిర్వహణ వ్యయము పాక్షికంగా సభ్యుల చేత ; ప్రభుత్వము చేత చట్టరీత్యా మంజూరు చేయబడిన ధనము చేత కొంత ఇతర వనరుల చేత భరించబడుతున్నది. అట్లు

వస్త్ర పరిశ్రమకు సంబంధించిన పరిశోధన కొరకు మరియు సభ్యుల యొక్క ప్రయోజనముల కొరకు సంయుక్తంగా ఈ సంఘం స్థాపించబడింది. ఇది లేనట్లయితే, ప్రతి సభ్య–మిల్లు కూడా ఒక పరిశోధన విభాగాన్ని, తన యొక్క కార్యక్రమములో భాగంగా స్థాపించుకోవాల్సి వుంటుంది. ఈ సమయ సందర్భాలలో ఈ ఆధీననుబంధ సంస్థను ఒక స్పష్టమైన విద్యావిషయక లక్షణాలు గల సంస్థగా , ఆస్ట్రేలియా కేసులో , ముందర సూచించిన విధంగా చెప్పవచ్చా ? అప్పీలుదారు–సంఘము యొక్క లక్ష్యాలు, నియమ నిబంధనలు , నిశితంగా పరిశీలించిన మీదట , ఇది , ఆసుపత్రి కేసునందు సూచించిన పరీక్షలన్నింటికి సరియైన సమాధానమిస్తుందని మరియు సెక్షన్ 2( j) ప్రకారము అది “ఆధీననుబంధ సంస్థ” మాత్రమే అని నిర్ణయించాల్సి వస్తుంది. ఇది ఒక క్రమమైన రీతిలో అంగీకరించబడ్డ కార్యక్రమం ; దానియొక్క లక్ష్యం , సమాజంలో ఒక భాగానికి (సభ్య మిల్లులకు) వస్తుపరమైన సేవలు అందించుట ; వస్తువుల తయారు చేయు పద్ధతియందు , నూతన విధానాలను ఆవిష్కరించుట; మరియు ఆ ఆవిష్కరణ యందు , తమ సభ్య మిల్లు ఎక్కువ స్తోమత , సమర్ధత ఎక్కువ లాభాలు పొందుటకు పునర్వవస్థీకరణ మరియు ఉత్పత్తి ఖర్చును తగ్గించుట ఇవి అన్నియు తమ యొక్క ఉద్యోగస్తుల చేత జరిపించుట (సాంకేతిక సిబ్బంది); ఒక ఉద్యోగిగా తాము జరిపిన పరిశోధన ఫలితాలపై ఏ విధమైన హక్కు లేకుండుట ; ఇది అంతయు ఒక వ్యవస్థీకృత వ్యాపారము లేక వృత్తి లాగా కొనసాగించుట ; యజమాని (ఆ సంఘము) మరియు దాని ఉద్యోగస్తుల మధ్య (సాంకేతిక సిబ్బంది మరియు ఇతరులు) మధ్య సహకారాన్ని ప్రతిపాదించుట ; ఏదైతే దాని విజయానికి అవసరమో; యజమానులకు , సంఘము యొక్క కార్యక్రమములు కొనసాగించుటకు డబ్బును సమకూర్చుటకు, అవసరమో ; మరియు తయారీ పద్ధతి యందు ; ఒక భౌతికమైన సేవ చేయుటకు అవసరమో, అట్టి లక్ష్యముతో ఒక సమాజము యొక్క పక్షానికి , ఎక్కువ స్తోమత మరియు రక్షణ , పునర్వవస్థీకరణతో ఎక్కువ లాభాలు పొందుట మరియు ఉత్పత్తి ఖర్చును తగ్గించుట మొదలగు లక్షణాలతో యినమడింపబడి ఉన్నది. ఇట్లు ఈ సంఘము యొక్క కార్యక్రమాలు , పూర్తిగా విద్యా సంస్థను సూచించగలిగే కార్యక్రమాలు చాలా కొద్దిగా మాత్రమే ఉన్నాయని మా అభిప్రాయము. మా ముందు యీ పారిశ్రామిక వివాదాన్ని లేవనెత్తిన ఉద్యోగులు , అప్పీలుదారు , అసోసియేషన్ కొనసాగించే పరిశోధన కొరకు ఏమియు తమ భాగంగా చెల్లించరు ; ఈ సంఘాన్ని వ్యవస్థీకరించిన పద్ధతి; మరియు సాంకేతిక సిబ్బంది అంతయు , పరిశోధకులు అందరూ కూడా , సంస్థ ఉద్యోగస్తులే , మరియు వారికి ఈ పరిశోధన ఫలితాలపై ఎలాంటి హక్కు లేదు ; ఇది అంతయు ఈ ఆధీనానుబంధ సంస్థ యొక్క స్వభావము , ఎక్కువ మిల్లులు (సభ్య మిల్లులు) ఘనమైన లాభాలను పరిశోధన పేరుతో వృత్తి వ్యాపారాలను ఒక వ్యవస్థీకృత పద్ధతిలో కొనసాగించాలన్నది వాటి లక్ష్యం. ఈ పరిస్థితుల

దృష్ట్యా అప్పీలుదారు సంఘము కొనసాగించే కార్యక్రమాలు , సెక్షన్ 2 ( j) లో నిర్వచించిన విధంగా "పరిశ్రమ" అన్న పదము పరిధిలోనికి వస్తుందని ముగించుటకు మాకు ఎట్టి సంకోచము లేదు , మరియు దానిని ఒక విద్యా సంస్థతో సమానము చేయలేము.ఈ విచారణ దృష్ట్యా , ఎప్పుడైతే అప్పీలుదారు మరియు దాని ఉద్యోగుల మధ్య ఒక వివాదము తలెత్తిందో , తప్పక అది పారిశ్రామిక వివాదమే మరియు అది సరియైన విధాన ప్రకారమే పరిష్కారము కొరకు చట్ట ప్రకారము , న్యాయ నిర్ణేతలకు సూచించబడింది.

ఈ అప్పీలు విఫలమైన దృష్ట్యా , ఒక వర్గము వారికి ఖర్చులతో కొట్టివేయబడింది.

అప్పీలు కొట్టివేయబడింది.

---